

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

విద్యుత్ కోతలపై ప్రజల ఆగ్రహం..



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 256 పేజీలు - 08 వెల - 05/- శుక్రవారం 11-09-2026


## సస్పెన్స్‌కు తెర.. ఏడేళ్ల తర్వాత

# భారత్‌కు వస్తున్న జిన్‌పింగ్..



ఇంటర్నెట్ డెస్క్:

**చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనకు సంబంధించిన ఉత్కంఠకు తెరపడింది. ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్నారు. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరవుతారని చైనా అధికారికంగా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ భారత్‌కు వస్తున్నారు. జిన్‌పింగ్ పర్యటనపై చివరి వరకు చైనా స్పష్టత ఇవ్వకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. బ్రిక్స్ సదస్సుకు కేవలం రెండు రోజులు మాత్రమే ఉన్న సమయంలో చైనా ఉత్కంఠకు తెరదించింది.**


జిన్‌పింగ్ భారత్ పర్యటన ఇప్పుడు ఇరు దేశాల సంబంధాల్లో కీలక పరిణామంగా మారింది. జిన్‌పింగ్ చివరిసారిగా 2019లో భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత భారత్-చైనా సంబంధాల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ ఘర్షణ ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఆ పరిణామాల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి.ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ పర్యటనను కేవలం బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే కార్యక్రమంగా కాకుండా భారత్-చైనా సంబంధాల్లో మారుతున్న సమీకరణాలకు సంకేతంగా కూడా చూస్తున్నారు జిన్‌పింగ్ భారత్‌కు వస్తున్న నేపథ్యంలో అందరి దృష్టి ఇప్పుడు మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీ పైనే ఉంది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు సమావేశమయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 12న సదస్సు తొలి రోజునే మోదీ జిన్‌పింగ్ భేటీ జరిగే అవకాశం ఉందని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే అధికారికంగా ద్వైపాక్షిక సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది.



బ్రిక్స్ సదస్సు కోసం జిన్‌పింగ్

## భారత్‌కు వస్తారా.. ఇప్పటికీ క్లారిటీ లేదంటున్న చైనా..


బ్రిక్స్ సదస్సు ప్రారంభానికి ఇంకా 48 గంటల కంటే తక్కువ సమయమే ఉంది. అయినప్పటికీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. అయితే జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా? వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక భేటీ ఉంటుందా? అనే అంశాలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. చైనా విదేశాంగ శాఖను జిన్‌పింగ్ పర్యటన గురించి ప్రశ్నించగా.. తమ వద్ద ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం లేదని తెలిపింది.



ఆస్తి కోసం కొడుకు చేసిన

## కుట్రలకు సుప్రీంకోర్టు చెక్.. తల్లి కాళ్లు పట్టుకోమని ఆదేశం..

ఓ వ్యక్తి మోసపూరితంగా తల్లిదండ్రుల ఆస్తిని తన సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందుకోసం నకిలీ పత్రాలను తయారు చేశాడు. ఆస్తి తనదేనంటూ సుప్రీంకోర్టుకు వెళ్లాడు. తల్లిదండ్రులను మోసం చేయాలని భావించిన అతడికి సుప్రీంకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా.. తల్లి పాదాలు తాకి క్షమాపణ కోరమని అతడిని ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. ఢిల్లీకి చెందిన ఓ వృద్ధ జంట ఎంతో కష్టపడి బిల్డింగ్ కట్టుకుంది. ఆ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఆ దంపతుల కొడుకు, కోడలు ఉంటున్నారు. ఆ బిల్డింగ్ మొత్తాన్ని సొంతం చేసుకోవాలని వృద్ధ దంపతుల కుమారుడికి బుద్ధి పుట్టింది.



ఏఐ ఫేక్ వీడియోలతో మోసాలు..

## ప్రజలకు ప్రియాంక గాంధీ ఆఫీస్ హెచ్చరిక..

సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఏఐ ఫేక్ వీడియోలను నమ్మి మోసపోవద్దని ఆమె ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు ప్రియాంక గాంధీ వాయిస్, ముఖంతో ఏఐ వీడియోలు సృష్టిస్తున్నారని పేర్కొంది.

ఉద్యోగులు, పెన్షనర్లకు

## మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్ఎస్ నదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు.



## శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

## మంత్రి తుమ్మలపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు



మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పనితీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంత్రిగా తుమ్మల చాలా బాగా పనిచేస్తున్నారని.. తాము ఇలాంటి మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఎప్పుడైనా ఫోన్ చేసినా తుమ్మల స్పందిస్తారని.. ఆదివారం రోజున కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పనిలో ఉన్న సమయంలో ఫోన్ ఎత్తలేకపోయినా తిరిగి కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు.

## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం



ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు.

## కనీస వేతనాలు చెల్లించడంలో దేశానికి తెలంగాణ ఆదర్శం: మంత్రి వివేక్

హైదరాబాద్,

కనీస వేతనాలు చెల్లించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. గురువారం తెలంగాణ అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.అయితే ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై ప్రభుత్వం కమిటీ వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నదీమ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. అందుకోసం త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు.



# బ్రిక్స్ సదస్సు కోసం జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా.. ఇప్పటికీ క్లారిటీ లేదంటున్న చైనా..

ఇంటర్నెట్ డెస్క్:

బ్రిక్స్ సదస్సు ప్రారంభానికి ఇంకా 48 గంటల కంటే తక్కువ సమయమే ఉంది. అయినప్పటికీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. అయితే జిన్‌పింగ్ భారత్‌కు వస్తారా? వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక భేటీ ఉంటుందా? అనే అంశాలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. చైనా విదేశాంగ శాఖను జిన్‌పింగ్ పర్యటన గురించి ప్రశ్నించగా.. తమ వద్ద ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం లేదని తెలిపింది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. ఏడు సంవత్సరాల తర్వాత ఆయన భారత పర్యటన చేసినట్లవుతుంది. జిన్‌పింగ్ భారత్ పర్యటన ఖరారైతే అందరి దృష్టి ప్రధానంగా మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపైనే ఉంటుంది. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సరిహద్దులో ఉద్రిక్తతలు, పరస్పర అనుమానాలు రెండు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలపై ప్రభావం చూపాయి.ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను క్రమంగా మెరుగుపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ కూడా చైనా ఉత్పత్తులపై 2020లో విధించిన కొన్ని ఆంక్షలను సడలించింది. రెండు దేశాల మధ్య రాజకీయ విభేదాలు కొనసాగుతున్నప్పటికీ వాణిజ్య సంబంధాలు మాత్రం బలంగానే ఉన్నాయి. గత ఏడాది భారత్-చైనా ద్వైపాక్షిక వాణిజ్యం 12.4 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరింది. పదేళ్ల క్రితం నమోదైన 71.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ. ఈ ఏడాది ఇప్పటివరకు ఇరు దేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో జరిగింది. భారత్-చైనా సంబంధాలపై బీజింగ్ నుంచి వచ్చిన తాజా వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయి . ఇరు దేశాలు పోటీదారులు కాదని, భాగస్వాములని పేర్కొంది. ఒకరి అభివృద్ధికి మరొకరు అవకాశాలు కల్పించుకుంటూ ముందుకు సాగాలని జిన్‌పింగ్, మోదీ భావిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. అయితే ఈ వ్యాఖ్యలకు అనుగుణంగా వాస్తవ సంబంధాలు ఎంతవరకు ముందుకు వెళ్తాయన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

# ఆస్తి కోసం కొడుకు చేసిన కుట్రలకు సుప్రీంకోర్టు చెక్.. తల్లి కాళ్లు పట్టుకోమని ఆదేశం..

ఇంటర్‌నెట్ డెస్క్:

ఓ వ్యక్తి మోసపూరితంగా తల్లిదండ్రుల ఆస్తిని తన సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. ఇందుకోసం నకిలీ పత్రాలను తయారు చేశాడు. ఆస్తి తనదేనంటూ సుప్రీంకోర్టుకు వెళ్లాడు. తల్లిదండ్రులను మోసం చేయాలని భావించిన అతడికి సుప్రీంకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా.. తల్లి పాదాలు తాకి క్షమాపణ కోరమని అతడిని ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. ఢిల్లీకి చెందిన ఓ వృద్ధ జంట ఎంతో కష్టపడి బిల్డింగ్ కట్టుకుంది. ఆ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఆ దంపతుల కొడుకు, కోడలు ఉంటున్నారు. ఆ బిల్డింగ్ మొత్తాన్ని సొంతం చేసుకోవాలని వృద్ధ దంపతుల కుమారుడికి బుద్ధి పుట్టింది.ఈ నేపథ్యంలోనే నకిలీ పత్రాలు సృష్టించాడు. ఆ బిల్డింగ్‌కు తానే యజమానినని చెప్పుకోవటం మొదలెట్టాడు. దీంతో వృద్ధ దంపతులు కోర్టును ఆశ్రయించారు. జిల్లా కోర్టు, ఢిల్లీ హైకోర్టు వారికి సానుకూలంగా తీర్పును ఇచ్చాయి. దీంతో వృద్ధ దంపతుల కుమారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. గురువారం ఈ పిటిషన్‌పై జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆస్తి కోసం తల్లిదండ్రులను కోర్టుకు ఈడ్చిన కుమారుడికి ధర్మాసనం మొట్టికాయలు వేసింది.'తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకో. ఆమెను క్షమించమని కోరు' అని ఆదేశించింది. తల్లిదండ్రులను వేధించే వారికి, ఆస్తి కోసం మోసం చేసేవారికి న్యాయస్థానాల నుంచి రక్షణ ఉండదని ధర్మాసనం పేర్కొంది. భారతీయ సమాజంలో.. అన్ని మతాల్లో తల్లికి ఉన్నతస్థానం ఉందని తెలిపింది. కొడుకు పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. 60 రోజుల్లో ఇంటిని ఖాళీ చేయాలని, తల్లిదండ్రులకు పరిహారం ఇవ్వాలని స్పష్టం చేసింది.

# ఏఐ ఫేక్ వీడియోలతో మోసాలు.. ప్రజలకు ప్రియాంక గాంధీ ఆఫీస్ హెచ్చరిక..

న్యూఢిల్లీ,

సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఏఐ ఫేక్ వీడియోలను నమ్మి మోసపోవద్దని ఆమె ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు ప్రియాంక గాంధీ వాయిస్, ముఖంతో ఏఐ వీడియోలు సృష్టిస్తున్నారని పేర్కొంది. ప్రియాంక గాంధీ పేరుతో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వైరల్ అవుతున్న ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ వీడియోలను క్లిక్ చేయవద్దని ప్రియాంక గాంధీ ఆఫీస్ విజ్ఞప్తి చేసింది.సోషల్ మీడియాలో ప్రియాంక పేరుతో అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే వెంటనే 'రిపోర్ట్' లేదా 'బ్లాక్' చేయాలని కోరింది. పెట్టుబడుల పేరిట జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని ప్రియాంక గాంధీ ఆఫీస్ ప్రజలను హెచ్చరించింది. ఈ మేరకు గురువారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్,

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్‌ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్‌ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. అర్హులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. ఓటీపీతో హెల్త్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.గురువారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈహెచ్‌ఎస్ కింద ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పారు. నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు 1.5 శాతం చొప్పున చెల్లింపు.. ప్రభుత్వం కూడా అంతే మొత్తం చెల్లిస్తుందని పేర్కొన్నారు. 921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఆ జాబితాలో 114 ప్రభుత్వ, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీ-ఆథరైజేషన్ చేసినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై అసెంబ్లీలో చర్చ..

**ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారింది**

**కేంద్రం నిబంధనలు సడలిస్తే మరింత పెట్టుబడులు**

**పారిశ్రామిక వృద్ధితో భారీగా డిమాండ్**

**ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్:

తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు. అయితే, దీనికి అధిక వ్యయం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల కారణంగా ఒక్క మెగావాట్‌కు రూ.1.30 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. కేంద్రం నిబంధనలు సడలిస్తే పెట్టుబడులు మరింత పెరుగుతాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందని.. పారిశ్రామిక వృద్ధితో డిమాండ్ భారీగా పెరుగుతోందన్నారు. మరోవైపు, విద్యుత్ సబ్సిడీల కోసం ఏటా రూ.19 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అలాగే, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపైనా కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు అమ్రాబాద్‌లో 80 గ్రామాల సోలరైజేషన్‌కు పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇందుకోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు, ప్రజలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. అలాగే, సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలకు భట్టి విక్రమార్క సూచించారు.

# శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

హైదరాబాద్,

తెలంగాణ శాసనమండలి నుంచి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు. గురువారం మండలి ప్రారంభమైన తర్వాత 22ఎపై చర్చించాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను శాసనమండలి చైర్మన్ తిరస్కరించారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. చైర్మన్ పోడియం వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. పేపర్లు చించి గాలిలోకి ఎగరేశారు. అనంతరం మండలి నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించిన బీఆర్ఎస్ సభ్యులు బయటకు వెళ్లిపోయారు.

# మంత్రి తుమ్మలపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

హైదరాబాద్,

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పనితీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రాకేష్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. మంత్రిగా తుమ్మల చాలా బాగా పనిచేస్తున్నారని.. తాము ఇలాంటి మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఎప్పుడైనా ఫోన్ చేసినా తుమ్మల స్పందిస్తారని.. ఆదివారం రోజున కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పనిలో ఉన్న సమయంలో ఫోన్ ఎత్తలేకపోయినా తిరిగి కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేస్తే మంచి అని చెప్పాల్సిందేనని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.ఏదైనా సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తే ఓపికగా విని.. దాని పరిష్కారం కోసం ఫాలోఅప్ చేస్తారని బీజేపీ ఎమ్మెల్యేలు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకూ సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు.. మళ్లీ ఫోన్ చేసి పరిస్థితిని వివరిస్తారని చెప్పారు. ఎప్పుడు సమస్య పరిష్కారం అవుతుందో కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తారని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం

హైదరాబాద్,

ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిర్యాలగూడలో నూతన డిపో ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డికి చుక్కెదురు



ఢిల్లీ,

ఏపీలో లిక్కర్ రవాణా కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. ముందస్తు బెయిల్ కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. ఈడీ కస్టడీ నుంచి తిరిగి సిట్ కస్టడీకి తీసుకోవాలని సూచించింది.

**ఇది తీవ్రమైన కేసు: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్**

ఇది అత్యంత తీవ్రమైన కేసని, ఇందులో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారని ధర్మాసనంలోని మిగిలిన జడ్జిలకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కేసుతో పాటు ఇతర దర్యాప్తు సంస్థల కేసులు సమాంతరంగా విచారణ జరిపితే తప్పేమిటని నిందితుల తరపు న్యాయవాదులను సీజేఐ ప్రశ్నించారు. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత, సిట్ కస్టడీకి తీసుకునేందుకు ప్రొడక్షన్ వారెంట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం సంబంధిత కింది కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. మెరిట్స్ ఆధారంగా బెయిల్ దరఖాస్తును కోర్టు పరిశీలిస్తుందని తేల్చిచెప్పింది.

# థాయ్‌లాండ్‌కు వెళ్తున్నారా?.. కొత్త రూల్స్ తెలుసుకోండి.!

ఇంటర్నెట్ డెస్క్: థాయ్‌లాండ్‌కు వెళ్లాలని ప్లాన్ చేస్తున్న భారతీయ ప్రయాణికులు కొత్త నిబంధనలను తెలుసుకోవాలి. సెప్టెంబర్ 15, 2026 నుంచి భారతీయ సాధారణ పాస్‌పోర్ట్‌దారులు వీసా లేకుండా థాయ్‌లాండ్‌లో ఉండే గడువులో మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు పాటించాల్సిన నిబంధనలు, వెంట తీసుకెళ్లాల్సిన పత్రాలపై బ్యాంకాక్‌లోని భారత రాయబార కార్యాలయం పలు సూచనలు చేసింది.

**వీసా లేకుండానే థాయ్‌లాండ్‌కు వెళ్లొచ్చు**

భారతీయ పర్యాటకులు వీసా లేకుండానే థాయ్‌లాండ్‌కు వెళ్లవచ్చు. అయితే సెప్టెంబర్ 15 నుంచి వీసా మినహాయింపు కింద అక్కడ ఉండే గడువును 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించారు. అంటే పర్యాటకం కోసం వెళ్లే భారతీయ సాధారణ పాస్‌పోర్ట్‌దారులు ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. అయితే గరిష్ఠంగా 30 రోజుల వరకు మాత్రమే ఉండేందుకు అనుమతి ఉంటుంది.

**పాస్‌పోర్ట్ ఆరు నెలలు చెల్లుబాటులో ఉండాలి**

థాయ్‌లాండ్‌కు చేరుకునే తేదీ నుంచి మీ పాస్‌పోర్ట్ కనీసం ఆరు నెలలు చెల్లుబాటులో ఉండాలి. కాబట్టి ప్రయాణానికి ముందే పాస్‌పోర్ట్ గడువు తేదీని చెక్ చేసుకోవడం మంచిది. పాస్‌పోర్ట్ గడువు దగ్గరలో ఉంటే ముందుగానే దాన్ని రెన్యూవల్ చేసుకోవాలి.

# ఎంపీపీ నసురుద్దీన్‌ను ని పరామర్శించిన,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల మండల ఎంపీపీ టి. నసురుద్దీన్ ని మరియు వారి సతీమణి ని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు



నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నసురుద్దీన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాజీవ్ రెడ్డి గారు, వారికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజుజ సభ్యులు బనవాసి బసి రెడ్డి , జిల్లా కార్యదర్శి టి.కె. బందె నవాజ్ , వైస్ ఎంపీపీ అల్వాల వెంకట రామిరెడ్డి ఎంపీటీసీ కైరవాడి పులికొండ , నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ బాషా మహేష్ రెడ్డి, బాబూలాల్, గిడ్డయ్యతో పాటు గోనెగండ్ల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ సమీపంలో గుర్తు తెలియని సాధువు మృతి..



పాణ్యం సెప్టెంబర్ 10 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని వైన్ షాప్ సమీపంలో గుర్తు తెలియని సాధువు (60) మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల జీజీహెచ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఓ మనిషి ఒడిదొడుకులు ఎదురైన ప్రయత్నాన్ని కొనసాగించు

పల్లె వెలుగు:మనిషి జీవితం సమస్యలవలయం కోరికలు అనంతంకోర్కెలుపరస్పర




పూరకాలుకోర్కెలు పోటీపడుతాయి కోర్కెల సాధనకై ప్రయత్నిస్తాడు. కోర్కెలు ప్రయత్నం తృప్తి ఇదే మానవుని జీవిత చక్రం.ఓ మనిషి గమ్యం వైపు నడిచే దారిలో అడ్డంకులు ఎదురైతే ఆగిపోవద్దు. నిప్పులు కురిసే దారులైనానిన్ను ఆపే శక్తులైనా శిరస్సు వంచి లొంగిపోకు.నీ సంకల్పాన్ని వదిలిపెట్టకు ఒడిదొడుకులు ఎదుర్కో గాయాలే నీకు ఆయుధాలు ఓటములే నీకు పాఠాలు సుడిగాలిని ఎదురించే ధైర్యానివై కొత్త చరిత్రను సృష్టించు అలలు ఎగసి పడితేనే సముద్రానికి అందం.పోరాడి సాధిస్తేనే జీవితానికి సార్థకత విధి రాసింధని విధికి తలవంచ.కులక్ష్యసాధనలో అడ్డంకులుఎదురైన గమ్యాన్ని చేరే వరకు ప్రయత్నాన్ని ఆపకు ప్రయత్నం కొనసాగించు నీ చెమట చుక్కలను ముత్యంగా మార్చుకో.నీ అడుగులే అభివృద్ధి పథంగా మార్చుకోవిజయం సాధించేవరకు

శ్రమిస్తూ ముందుకు సాగిపో నువ్వు నడిచే దారిలో ముళ్ళు ఎదురైనఅవి నీ పట్టుదలను ఆపలేవు పడిపోవడం తప్పు కాదు.పడిన ప్రతి సారి ఒక శిఖరంలాపైకి లేవడమే అసలైన గెలుపు.ఓ మనిషినీ శ్వాస ఉన్నంత వరకునీప్రయత్నాన్ని ఆపకు అపుడే విజయంనీ సొంతమవుతుంది.అప్పుడే నూతన చరిత్రను సృష్టించి స్ఫూర్తిగా నిలుస్తావు.నేదునూరి కనకయ్య రచయిత కాలమిస్ట్ హైదరాబాద్.

## కస్తూరిబాలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం




మణి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10: బండి ఆత్మకూరు లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో గురువారం ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మానసిక వైద్య కౌన్సిలర్ రంగనాయకులు మాట్లాడుతూ ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని అన్నారు. సమస్య గురించి చెప్పటం బలహీనత కాదు కానీ, సమస్య గురించి మాట్లాడటం ధైర్యం అనే సందేశాన్ని పిల్లలకు తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని బాలికలకు సూచించారు. సహాయం కోరుదాం సహాయం అందిద్దాం అనే నినాదాన్ని తెలిపి పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఒక చిన్న మాట ఒక ప్రాణాన్ని కాపాడుతుంది అనే నాటిక ద్వారా తెలియజేసి ఆత్మహత్యల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, అనురాధ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ కోతలు దోమల బెడదతో అల్లాడుతున్న ప్రజలు.

**లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతను ఎత్తివేయాలి. సిపిఎం.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న, బాల వెంకట్ తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ సరింగా లేకపోవడం వల్ల రోడ్లపై నీళ్లు నిలువ ఉండటం వల్ల అక్కడ దోమలు చేరి ప్రజలకు కుట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అంటురోగాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు లేక ప్రజలకు పనులు లేక పూట గడవని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ అధికారులు లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు ను సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు కరెంటు కోతలతో పిల్లలు, వృద్ధులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న స్థానిక అధికార పార్టీ నాయకులు , విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు . అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరంతరం కరెంటు ఇస్తామని చెప్పి గద్దెనెక్కినటువంటి ప్రభుత్వం నిరంతరం రాత్రి సమయాల్లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో కోతలు విధించడం చాలా దుర్మార్గంగా ఉందని అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహానికి గురికాకుండా విద్యుత్ అధికారులు కరెంటు కోతలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంజీవ రాయుడు, రామకృష్ణుడు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై ప్రజల ఆగ్రహం..

**☛రాత్రివేళల్లో గంటల తరబడి కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు స్పందించని అధికారులు..**

పాణ్యం సెప్టెంబర్ 10 పల్లె వెలుగు : పాణ్యం,గడివేముల మండలాల్లో రాత్రివేళల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం రాత్రి సుమారు 7 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా, రాత్రి 11.20 గంటల సమయంలో పునరుద్ధరించారని తెలిపారు.దీంతో వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు చీకట్లో దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.విద్యుత్ సమస్యపై అధికారులకు ఫోన్లు చేసినా సరైన స్పందన లేదని వారు ఆరోపించారు.సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు పాణ్యం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లగా ఉదయం 11 గంటలైనా ఏఈ కార్యాలయానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో లోడ్ ఎక్కువగా ఉండటం, ఎల్‌సీ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని ఏఈ వివరణ ఇచ్చినట్లు తెలిపారు.విద్యుత్ లేకపోవడంతో గ్రామాల్లో భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యత ఎవరిదని



ప్రశ్నించారు.సమీపంలోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ పాణ్యం, గడివేముల మండలాల్లో కోతలు ఎందుకు కొనసాగుతున్నాయని నిలదీశారు.రాత్రివేళల్లో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని,పగటి సమయంలోనే అవసరమైన ఎల్‌సీలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ పాణ్యం విద్యుత్ ఏఈపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్బీ నాయకుడు వనం వెంకటాద్రి, ఎన్ఎస్ యుఐ జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్, ఎమ్మార్పీఎస్ నాయకుడు,రాజేష్, ఆటో యూనియన్ నాయకులు చంద్రుడు, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్ల డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం

**☛ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలి.. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.**

**☛బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు.**

ఆదోని (పల్లె వెలుగు): బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గురువారం ఆదోనిలోని సీఐటీయూ కార్యాలయంలో కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు తిప్పన్న, కార్యదర్శి పీఎస్ గోపాల్, సహాయ కార్యదర్శులు డి.లక్ష్మన్న, డి.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఉద్యోగ సంఘాలతో ఒప్పందం చేసుకున్నప్పటికీ, దానిని అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ డిమాండ్‌పై ఉద్యోగ సంఘాలు పలుమార్లు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు పిలుపునిచ్చారని తెలిపారు.




బ్యాంకుల్లో కొత్త నియామకాలు చేపట్టకుండా ఉన్న సిబ్బందితోనే అధిక పనిభారం చేయిస్తున్నారని విమర్శించారు. సిబ్బంది కొరతతో ఉద్యోగులపై పని ఒత్తిడి పెరుగుతోందని అన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, ఏఐబీఏ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ఆదోని రూరల్ పల్లె వెలుగు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, ఆదోని ఉమ్మడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ ఈరోజు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ ఇంత తీవ్రమైన కరువు ఏర్పడినప్పటికీ కూటమి నాయకులకు ప్రభుత్వానికి కళ్ళకు కనిపించడం లేదా ఆని అన్నారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వెంటనే ప్రభుత్వం తక్షణమే ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువులు,విత్తనాలు ధరలు పెంచి రైతులపై భారం వేసిందని వారన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి పెరిగిపోయిందని, తక్షణమే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు.తక్షణమే కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యల్లో భాగంగా రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో పంట రుణాలను మాఫీ చేయాలని,ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని,700 వేతనం ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, పశువులకు పశుగ్రాసం ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే రామాంజనేయులు, ఉచ్చి రప్ప, మండల నాయకులు అయ్యప్ప, మునిస్వామి, పాండురంగ, హనుమంత్ రెడ్డి, పట్టణ నాయకులు గోపాల్, తిప్పన్న, శాఖ కార్యదర్శిలు అనీఫ్ భాష,

తయన్న, వివిధ గ్రామాల పార్టీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# నిజాలు రాస్తే అరెస్టులా..? జర్నలిస్టుల గొంతు నొక్కే కుట్ర

**● బసప్ప, ఐ న్యూస్ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రతినిధిని బేషరతుగా విడుదల చేయాలి ● అక్రమ కేసులు ఎత్తివేయాలి.. ● ప్రభుత్వాన్ని నిలదీయాలి గౌస్ మహమ్మద్.**

ఆదోని (పల్లె వెలుగు): ప్రజా సమస్యలను, నంద్యాలలో జరుగుతున్న పరిణామాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సీనియర్ జర్నలిస్టు గౌస్ మహమ్మద్ తీవ్రంగా ఖండించారు. ఐ న్యూస్ కర్నూలు ఉమ్మడి జిల్లాల బ్యూరో బసప్ప, నంద్యాల ఐ న్యూస్ రిపోర్టర్‌లను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడమే జర్నలిస్టులు చేసిన తప్పా..? అని గౌస్ మహమ్మద్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రశ్నించడం, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఐ న్యూస్ రిపోర్టర్లు ప్రసారం చేసిన కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఖండన




ఇవ్వవచ్చని, పరువు నష్టం కలిగించే అంశాలుంటే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించవచ్చని అన్నారు. అలా కాకుండా జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ముఖ్యంగా విజయవాడ నుంచి కర్నూలుకు బస్సులో వస్తున్న బసప్పను మార్గమధ్యంలో అరెస్ట్ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతల అండదండలతోనే జర్నలిస్టులపై అక్రమ కేసులు, అరెస్టులు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డీజీపీ తక్షణమే స్పందించి అరెస్టయిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి, స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని కోరారు. జర్నలిస్టుల అరెస్టు అంశంపై ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు మౌనం వీడాలని గౌస్ మహమ్మద్ పిలుపునిచ్చారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని, ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఖరీఫ్ రైతులు నష్టపోయిన పట్టించుకోని ప్రభుత్వం,,

**☛వర్షాభావంతో ఎండిన పంటలను పరిశీలించాలి!నష్టపరిహారం రైతులకు ప్రకటించాలి,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10 ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు తాసిల్దార్ కార్యాలయం ముందు సురేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి గోవిందు, సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలంలో గత మంగళవారం 23 గ్రామాలను సిపిఎం కరువు యాత్ర(జీపులో) నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక పంటలు ఎండిపోయి, రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మండలంలో 80 శాతం రైతులు పత్తి పంట వేశారని అన్నారు. మొదటిసారి నాటిన పత్తి విత్తనాలు మొలవక రెండు నుండి నాలుగు సార్లు పత్తి విత్తనాలు నాటారని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ ఖర్చులు రైతులకు తడిసి మోపిడైనాయని ఈ సందర్భంగా సిపిఎం నాయకులకు రైతులు రుణగ్రస్తులవుతున్నారని బాధను వ్యక్తం చేశారు. ఒక రైతు ఒక ఎకరాకు 40,000 ఖర్చు చేస్తే 2 క్వింటాళ్ల వేరుశనగ పండిందని దుఃఖించాడు. వరి నాట్లు వేసుకుని ఎండిపోయిన రైతులు అధికారులు తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. దీనివల్ల వరి రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయారు. ఎల్ నినో ప్రభావంతో అనేక పంటలకు రైతులు బీమా చెల్లించారని, ఇదే బీమా గత 2024లో రైతులతో ఉల్లి, మిరప, పొగాకు, ఆముదము, కంది, సజ్జ,






కట్టించుకొని బీమా పరిహారం ఇవ్వలేదని తెలిపారు. అందువల్ల ఖరీఫ్ సీజన్లో రైతులు నష్టపోయిన ఒక ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరారు. గ్రామాలలో తాగునీటి సౌకర్యం, పశుగ్రాసం రైతులకు వెంటనే అందించాలని కోరారు. పత్తి, కొర్ర, వరి, మొక్కజొన్న పంటలకు ఉచిత బీమా సౌకర్యంతో అందరికీ బీమా పరిహారం అందించాలని, నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు సమస్యను పరిష్కరించిన రైతులను ఆదుకోక పోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తాసిల్దారు శ్రీనివాసులకు రైతుల సమస్యలపై 12 డిమాండ్ల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు రమేష్, కృష్ణ, కాలప్ప, కెవిపిఎస్ నాయకులు తిమ్మన్న, మెకానిక్ రాజు, రంగన్న, సోగనూరు రాము, నామాల రాముడు, మాదన్న, నరసింహులు, బనవాసి భాస్కర్, గోపాల్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు నిలువెత్తు రూపం

**-- శిల్పా మహిళా సహకార్ బ్యాంక్..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎన్నికల




కోసమో లేక ఓట్లకోసమో కాకుండా నిస్వార్థంగా గత 10 సంవత్సరాల నుండి నిర్విరామంగా మహిళా సాధికారతకు కృషిచేస్తున్న సంస్థగా మహిళల నమ్మకాన్ని చూరగొన్న సంస్థ శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గెలిచినా ఓడినా ఎటువంటి లాభాపేక్షలేకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా నిలబడి మహిళల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన తెలిపారు. గురువారం శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 167 మంది లబ్ధిదారులైన మహిళలకు 30 లక్షల 63వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ... శిల్పా కుటుంబం ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తామని, నిజాయితీగా ఉంటామని, నిజమే చెబుతారని, మోసాలు చెయ్యమని స్పష్టంచేశారు. గెలుపు ఓటములకు అతీతంగా నిర్విరామంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మంచి చేసేవారిని చెయ్యనివ్వకపోగా వారు మంచి చేసేదిలేదని పేర్కొన్నారు. అడ్డుకునే వారికి ఆస్తులు ఉన్నా అధికారాలు ఉన్నా ప్రజల కోసం మంచి చేసే మనస్తత్వం మాత్రం లేదని అన్నారు. శిల్పా సేవాసమితి సేవలను కక్షపూరితంగా అడ్డుకొని టెక్కె మార్కెట్ యార్డు కాంప్లెక్స్ నుండి శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ ను, రైతు సహకార్, మహిళా బ్యాంక్ ను ఖాళీ చేయించారని, అయితే అక్కడ ఏ ఒక్క దుకాణంలో నేటికీ వ్యాపారాలు చేయడం లేదని ఇది ప్రజలు గమనించాలన్నారు. మంచి చేసే సంస్థలను నడవనివ్వాలని హితవుపలికారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు చేపట్టి దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే కొత్త ఆలోచనలతో వ్యాపారాలు చేయాలని ఆసక్తి, ఉత్సాహం ఉన్న వారికి శిక్షణ అందించే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనే జర్ హరిలీల, మహిళలు పాల్గొన్నారు.

# మానసిక అవగాహనతోనే ఆత్మహత్య నివారణ సాధ్యం..

పాణ్యం సెప్టెంబరు 10 పల్లె వెలుగు : మానసిక అవగాహనతోనే ఆత్మహత్య నివారణ



సాధ్యమని శాంతిరాం వైద్యశాల మానసిక వైద్యురాలు డాక్టర్ సుప్రియ పేర్కొన్నారు. శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, శాంతిరామ్ మెడికల్ కాలేజ్ ఒ జనరల్ ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం లో భాగంగా గురువారం సాయంత్రం ఫార్మసీ కళాశాలలో ఆత్మహత్య నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళనలను ఎలా గుర్తించాలో వివరించారు. తోటి విద్యార్థుల్లో వచ్చే ప్రవర్తనా మార్పులను గమనించి, వారికి సరైన సమయంలో అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదని, ఒత్తిడి ఎదుర్కొంటున్న వారు వెంటనే నిపుణుల సహాయం లేదా ప్రభుత్వ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని అవగాహన కల్పించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాంతిరామ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. మధుసూదన్ చెట్టి మాట్లాడుతూ.. విద్యార్థుల మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో మరియు వార్డులలో మహిళల భద్రత,రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, శక్తి





యాప్ ప్రయోజనాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా శక్తి టీం బృందాలు మరియు ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని గ్రామాలలో సంబంధిత పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలు, మహిళలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలు/వార్డులలో సాధారణ ప్రజలు, మహిళలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, మహిళల భద్రత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకుండా,మీ దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న శక్తి యాప్ వినియోగం, దాని ద్వారా పొందగలిగే భద్రతా సేవల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమకు ఎదురయ్యే సమస్యలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, 100 నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని, అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఆర్థిక మోసాలు వంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఘటనలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ఆలస్యం చేయకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న పోలీసు భద్రతా, అత్యవసర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

## పోషకాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 10 పోషకాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల సాధ్యమని అంగన్వాడీ టీచర్స్ హేమలత, సుంకలమ్మ తెలిపారు. వారు 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా



2, 7వ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు హేమలత, సుంకలమ్మ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం,ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు.తగినంత ప్రొటీన్, పప్పుధాన్యాలు,ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు,చిరుధాన్యాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని సూచించారు.ముఖ్యంగా చిన్నారుల తొలి దశ అభివృద్ధిలో ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల బరువు, ఎత్తు, ఎదుగుదలను క్రమం తప్పకుండా పరిశీలించి, అవసరమైన పోషకాహారం అందించాలని తెలిపారు.పోషకాహార లోపాన్ని నివారించడం ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

## అక్కసు తో పొలంలో గడ్డి మందు కొట్టినందుకు..

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 10 : కుటుంబంలో మనస్పర్ధలు కారణంగా తోటి రైతు పొలంలో గడ్డి మందు కొట్టి పంటను పాడు చేశారని బాధిత రైతు గురువారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాడి మహేశ్వర్ రెడ్డి కి బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు పొలిమేరలో రెండు ఎకరాల పొలం ఉంది. ఈ పొలంలో మహేశ్వర్ రెడ్డి వరి సాగు చేశారని తెలుస్తోంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన తాడి లక్ష్మిరెడ్డి ఆయన భార్య విజయలక్ష్మి కలిసి పొలంలో అక్రమంగా ప్రవేశించి ఎకరా వరి పొలంలో ఈ నెల 5న గడ్డి మందు కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డి మందు కొట్టిన తర్వాత పొలం ఎండిపోవడంతో గుర్తించిన తాడి లక్ష్మిరెడ్డి, ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబంలో దాయాదుల మధ్య ఏర్పడిన మనస్పర్ధలను మనసులో పెట్టుకొని దాడి లక్ష్మిరెడ్డి పొలంలో గడ్డి మందు కొట్టారని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు ఎస్సై జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 11నఎంపీటీసీ ఓటర్ల
### జాబితాను నోటీసుబోర్డు నందు చూసుకోండి



దొర్నిపాడు సెప్టెంబర్ పది పల్లె వెలుగు న్యూస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే ఎంపీటీసీ ఎన్నికల కు సంబంధించి న ఓటర్ల జాబితా ను స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిననోటీసు బోర్డు నందు 11వ తేదీ శుక్రవారం ఉంచుతున్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు,ఈసందర్భంగ ఆమె మాట్లాడుతూ బోర్డు యందు ఏర్పాటుచేసిన ఓటర్ల జాబితాను ప్రజాప్రతినిధులు ప్రజలు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు ,గ్రామం ఓటర్లు అందరూ చూసిపరిశీలించుకుని సమస్యలుఏమైనాఅభ్యంతరాలుఉన్నట్లయితేతెలియజేయాలని ఆమెకోరారుఈకార్యక్రమంలో మండలములోనిసచివాలయసిబ్బందిపంచాయతీ కార్యదర్శులు కార్యాలయసిబ్బందిపాల్గొన్నారు

## గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి చంద్రశేఖర్ రావు.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఉన్న ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు గురువారం నాడు ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్స్ మరియు సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ గురించి తగు చర్యల గురించి హాస్పిటల్ కి వచ్చే ప్రతి పేషెంట్లను ఆప్యాయంగా పలకరించి వారికి ఏ విధంగా సహాయ చేయాలో అర్థం అయ్యే రీతిలో ప్రతి ఒక్కరిని పేషెంట్ ను వైద్య సిబ్బంది సహకరించాలని వివరించడం జరిగింది . అదేవిధంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే ను డ్రై డేగ గా పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ జబీన్ మేడం, సిహెచ్ఓ,హెచ్ఈఓ హాస్పటల్ సిబ్బంది మరియు స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలపై బేతంచెర్లలో సమన్వయ సమావేశం



పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 09: రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. వేడుకలను శాంతియుత వాతావరణంలో, పర్యావరణ హితంగా జరుపుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని నివారించాలని సూచించారు. మండపాల ఏర్పాటు, మైక్ సెట్ల వినియోగానికి పోలీసు, పంచాయతీ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోలీసులు సూచించిన భద్రతా మార్గదర్శకాలు, సమయ వేళలను కమిటీలు తప్పక పాటించాలని సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. మండపాల వద్ద పారిశుద్ధ్య లోపం లేకుండా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హరిప్రసాద్ స్పష్టం చేశారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఘాట్ వద్ద లైటింగ్, రోడ్లు, పారిశుద్ధ్య సౌకర్యాలతో మోడల్ ఘాట్ గా అభివృద్ధి చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఘాట్ అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని చైర్మన్ సీహెచ్ చలం రెడ్డి తెలిపారు.సమావేశంలో చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ హరిప్రసాద్, ఎంఆర్ఓ నాగమణి, సీఐ వెంకటేశ్వరరావు, వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు:ఎంపీపీ

మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ..అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో మండలంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎల్ ని నో ప్రభావంతో ఎండలు అధికమవుతున్నాయని,









ప్రజలు నీరును వృధా చేయకుండా కాపాడుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వచ్చే వేసవి కాలం వరకు విద్యుత్ కోతలు ఉండే అవకాశాలు ఉన్నాయని, ప్రతిరోజు మూడు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉండే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, ఉన్నత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్నామన్నారు.విద్యుత్ వినియోగదారు సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. మహానంది మండలంలో 6,800ఎకరాల్లో వరి 5,500 ఎకరాల్లో అరటి సాగు చేశారన్నారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తున్నందున వీరికి ఘనంగా అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, హౌసింగ్ ఏఈ షఫీ, ఏపీవో మల్లికార్జున, అటవీశాఖ డిఆర్ఓ హైమావతి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల గడువు తేదీని ఈ నెల చివరి వరకు పొడిగించాలి : సిపిఎం డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు పెన్షన్ అప్డేట్ చేసుకునేందుకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు సామాజిక పెన్షన్ ధరలకు గడువు తేదీని విధించడం సరైనది కాదని అన్ని రకాల సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవాలంటే కనీసం వారం రోజులు పడుతుందని ప్రభుత్వం పునరాలోచించి పెన్షన్లను అప్డేట్ చేసుకునేందుకు గడువు ఈ నెల చివరి వరకు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం జిల్లా నాయకులు నరసింహా, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కు టైం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తుందని అయితే పాత పెన్షన్లను నేటి వరకు లాక్కొచ్చి ఇప్పటినుంచి పెన్షన్ల కోసం అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సామాజిక పెంచెం దారులందరూ అప్డేట్ చేసుకున్నందుకు ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు తక్కువ సమయం ఇవ్వడం ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదని ముఖ్యంగా పెన్షన్లకు కావాల్సిన సర్టిఫికెట్లను సంబంధిత కార్యాలయాలకు వెళ్లి తీసుకుని వచ్చేందుకే వారం సమయం పడుతుందని, మళ్లీ వాళ్ళు అప్డేట్ చేసుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనటువంటి అవకాశం ఉందని అన్నారు. ఈ తరుణంలో పెన్షన్దారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కనీసం ఈనెల చివరి




వరకైనా చివరి తేదీని పెంచాలని అన్నారు. అలా కాకుండా ఈ వారం రోజులే సమయం కేటాయించడం వలన చాలామంది అర్హులు అప్డేట్ చేసుకోలేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రభుత్వం పైన కూడా తీవ్రమైన వ్యతిరేకత పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిఎం చంద్రబాబు ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన అందులో లాభాపేక్ష లేకుండా ప్రజలకు మేలు చేయరని ఇప్పటికే ప్రజల్లో బలమైన అవగాహన ఉందని, ప్రస్తుత తరుణంలో మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పింఛన్దారులను తమ వైపు తిప్పుకునేందుకు ప్రభుత్వం వారం రోజులు గడువు ఇచ్చిందని తెలిపారు . ఇప్పటికే ప్రజల్లో అనుమానం తలెత్తుతోందని, ఎలాంటి ఎన్నికలు లేకపోతే ప్రజల సంక్షేమాన్ని పట్టించుకునే పరిస్థితులలో చంద్రబాబు పాలన సాగుతుందని అందుకు ఉదాహరణ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అర్థం అవుతుందని, సూపర్ సిక్స్ పథకాలను అన్ని అమలు చేశామని చెప్తూనే అమలు చేయకుండా అన్నింటికి టోఖరా పెట్టి, ప్రజా వ్యతిరేక, దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో సాగుతుందని, ఆ అనుమానాలను నివృత్తి చేసే విధంగా ప్రభుత్వం లేనిపోని నిబంధనలను పెట్టి అర్హులైన పెన్షన్ దారులకు లబ్ధి చేకూర్చకుండా ఉండేందుకు కేవలం వారం రోజులు సమయం మాత్రమే ఇవ్వడం దుర్మార్గమని దీనిని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, నిజంగా అర్హులైన వాళ్ళ అప్డేట్ చేసుకునేందుకు ఈనెల చివరి వరకు గడువు తేదీని పెంచాలని అన్నారు.

—·—·—·—·—·—·—·—·—·—·—·—·—·—

## మైనారిటీల అభ్యున్నతి కోసం నిర్మించిన భవనాలు మైనారిటీల అభ్యున్నతికే వినియోగించాలి.

**పి ఎం జె వి కె మైనారిటీ భవనాలను రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకోవడాన్ని ఖండించిన ఎస్.డి.పి.ఐ**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మైనారిటీల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పి ఎం జె వి కె (ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ) కింద నిర్మించిన మైనారిటీ భవనాలను ఇతర రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించాలనే ప్రయత్నాలను ఎస్ డి పి ఐ పార్టీ తీవ్రంగా ఖండించింది. మైనారిటీల కోసం మంజూరైన భవనాలను పూర్తిచేసి, వాటిని మైనారిటీల విద్య, వసతి మరియు సామాజిక అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని ఎస్ డి పి ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ, 2018లో అప్పటి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ద్వారా ప్రతిపాదనలు పంపించగా పి ఎం జె వి కె పథకం కింద నంద్యాలలో ఆరు భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో మైనారిటీ ఉర్దూ జూనియర్ కాలేజ్ ఽ హాస్టల్, మైనారిటీల ఫ్రీ మెట్రిక్ బాలికల హాస్టల్, ఫ్రీ మెట్రిక్ బాలుర హాస్టల్, పోస్టుమెట్రిక్ బాలికల హాస్టల్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్, సద్భావన భవన్ ఉన్నాయని తెలిపారు. 2022లో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, ఆరు భవనాల్లో నాలుగు భవనాలు పూర్తికి చేరుకున్నా వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి, మైనారిటీల అభ్యున్నతికి ఈ భవనాలను అంకితం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్ల్యూ ఐ ఎం ( ఉమెన్ ఇండియా మూమెంట్) నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పూల జరీన మాట్లాడుతూ, మైనారిటీల కోసం మంజూరైన ఆరు భవనాల్లో నాలుగు భవనాలు పూర్తయినప్పటికీ, సద్భావన భవన్, మైనారిటీ ఉర్దూ జూనియర్ కాలేజ్ ఽ హాస్టల్ భవనాలను సకాలంలో పూర్తి చేసి ప్రారంభించకపోవడం వల్ల వాటికి కేటాయించిన నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫారూక్ మైనారిటీలకు కేటాయించిన ఈ భవనాల కోసం అవసరమైన నిధులను తిరిగి కేటాయించి, మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేసి మైనారిటీలకు అంకితం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మైనారిటీలకు కేటాయించిన భవనాల విషయంలో నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా మాట్లాడుతూ, మైనారిటీల హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్ డి పి ఐ, ఆల్ మేవ, ఎన్ ఎం జేఏసీ, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పోరాడి సాధించుకున్న భవనాలను పూర్తిచేసి మైనారిటీలకు అంకితం చేయాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు.

మైనారిటీల కోసం నిర్మించిన భవనాలను నిర్లక్ష్యం చేయడం మైనారిటీలపై ప్రేమా? లేక ద్వేషమా? మైనారిటీల అభ్యున్నతి ప్రభుత్వానికి నిజంగా ఇష్టమా? అని ఆయన ప్రశ్నించారు.

మైనారిటీలకు చెందిన భవనాలను ఇతర రాజకీయ స్వలాభాల కోసం వినియోగించాలనే ప్రయత్నాలు మైనారిటీల అభివృద్ధికి అడ్డంకిగా మారుతాయని ఆయన హెచ్చరించారు. మైనారిటీల కోసం కేటాయించిన ప్రతి ఆస్తి, ప్రతి నిధి, ప్రతి సదుపాయం మైనారిటీల అభ్యున్నతికే ఉపయోగపడాలని స్పష్టం చేశారు.

మైనారిటీల భవనాలు మైనారిటీలకే -- రాజకీయ స్వలాభాలకు కాదు. పెండింగ్లో ఉన్న భవనాలను వెంటనే పూర్తి చేసి మైనారిటీలకు అంకితం చేయాలి అని ఎస్ డి పి ఐ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు మణిహారం హనీఫ్, డబ్ల్యూ ఐ ఎం నంద్యాల జిల్లా కార్యదర్శి తస్లీమ్, ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మాజీద్ ఖాన్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ హుస్సేన్, జిల్లా మరియు అసెంబ్లీ నాయకులు, డబ్ల్యూఐఎం మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో మరో మైలురాయి

**● ఇంటింటి చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు జీటీఎస్ తరహాలో కేంద్రాలు ● డంప్‌యార్డుకు వెళ్లే సమయం తగ్గించి ఇంటింటి సేకరణకు అధిక సమయం ● 100 శాతం ఇంటింటి చెత్త సేకరణే లక్ష్యం ● చిన్న విగ్రహాల నిమజ్జనానికి వినాయక ఘాట్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ● కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచి, 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యాన్ని సమర్థవంతంగా సాధించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు చెత్తను తరలించేందుకు ప్రతిసారీ గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జీటీఎస్ తరహాలో రెండు చెత్త బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం విశాల్ మార్ట్ వెనుక ఈ-ఆటోల చార్జింగ్ కేంద్రం వద్ద, జొహరాపురం రోడ్డులోని జీటీఎస్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..




ఇప్పటివరకు ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు సేకరించిన చెత్తను తరలించేందుకు గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. దీంతో వాహనాలు డంప్‌యార్డుకు వెళ్లి తిరిగి రావడానికి ఎక్కువ సమయం పట్టడంతో పాటు, ఆ సమయాన్ని ఇంటింటి చెత్త సేకరణకు పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం లేకపోయేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా జీటీఎస్ తరహాలో రెండు చెత్త బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీలోని విశాల్ మార్ట్ వెనుక ఈ-ఆటోల చార్జింగ్ కేంద్రం వద్ద ఒకటి, జొహరాపురం రోడ్డులోని జీటీఎస్ వద్ద మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో చెత్తను సులభంగా పెద్ద కంపాక్టర్ వాహనాల్లోకి బదిలీ చేసేందుకు ప్రత్యేక ర్యాంపులను నిర్మించినట్లు చెప్పారు. మొత్తం 3 కంపాక్టర్లు ఇక్కడ చెత్త తరలింపు చేస్తుంటాయన్నారు. ఇకపై ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో చెత్తను సేకరించిన అనంతరం సమీపంలోని బదిలీ కేంద్రానికి చేరుకుని, అక్కడ ఏర్పాటు చేసిన పెద్ద కంపాక్టర్ వాహనాల్లోకి చెత్తను బదిలీ చేస్తాయని కమిషనర్ తెలిపారు. అనంతరం కంపాక్టర్ వాహనాలు చెత్తను నేరుగా గార్గేయపురం డంప్‌యార్డుకు తరలిస్తాయని



చెప్పారు. ఈ విధానం ద్వారా చెత్త సేకరణ వాహనాలు గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లి తిరిగి రావడానికి పట్టే సమయం తగ్గుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఆదా అయ్యే సమయాన్ని పూర్తిగా ఇంటింటి చెత్త సేకరణకు వినియోగించుకోవడం ద్వారా వాహనాలు ఎక్కువ సమయం ప్రజల మధ్య ఉండి మరిన్ని ఇళ్ల నుంచి చెత్తను సేకరించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. తద్వారా 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యాన్ని మరింత సమర్థవంతంగా సాధించేందుకు ఈ విధానం దోహదపడుతుందని చెప్పారు. అంతకుముందు వినాయక ఘాట్‌ను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. నగర ప్రజలు ఇళ్లలో ప్రతిష్ఠించే చిన్న మట్టి విగ్రహాల నిమజ్జనానికి ఘాట్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన సమయానికి వర్షాలు కురిస్తే, వర్షపు నీరు నిల్వ ఉండేలా నిర్మిస్తున్న అడ్డుకట్టను పరిశీలించారు. అడ్డుకట్ట నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ, వర్షాలు కురిసి తగినంత నీరు అందుబాటులోకి వస్తే చిన్న విగ్రహాల నిమజ్జనానికి వినాయక ఘాట్‌ను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన కర్నూలు సాధనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ గిరిరాజ్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, జిలానీ, ఫరూక్, శివశంకర్, మునిస్వామి, వెహికల్ ఇంచార్జీ కురుబ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి.

**రహదారి ప్రమాదాలు ట్రాఫిక్ మరియు రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు..**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రతి చోట ప్రజలతో పోలీసుల సాన్నిహిత్యం ఉండేలా ముందస్తు నేరాలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్ల వద్ద,రద్దీ ప్రదేశాలలో, బ్లాక్ స్పాట్ల వద్ద విజిబుల్ పోలీసింగ్ మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం



జరిగింది.

పోలీసు వారి ముఖ్య సూచనలు . 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు/సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం.

వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. మరియు వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు.

మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

మోటర్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు త్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు.

జీవితం మీది -- రక్షణ మీ చేతుల్లోనే! అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. రోడ్డుభద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాన విధించడం జరిగింది.

## సంక్షేమం రాష్ట్ర అభివృద్దే టిడిపి లక్ష్యం

### -టిడిపి నాయకుడు చేలుం గారి అంకన్నయాదవ్

దొర్నిపాడు సెప్టెంబర్ 10 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్రం,గ్రామాల అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దొర్నిపాడు టిడిపి నాయకుడు అంకన్న



యాదవ్ అన్నారు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు, అనంతరం కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చినట్లు ఆయన తెలిపారు, ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ అన్న క్యాంటీన్లు, మెగాడీఎస్సీ వంటిహామీలను అమలుపరిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకూటమిప్రభుత్వమేనని ఆయన అన్నారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో అఖండ విజయం సాధించి విజయడంకామోగిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## కరెంటు కోతలపై భగ్గుమంటున్న మహిళలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కరెంటు కోతలతో



తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సౌందర్య గ్రామ ఐక్య సంఘం పొదుపు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులుగా లోడ్ రిలీఫ్ పేరుతో కరెంటు కోతలు విధించడంతో ఉక్క పోత దోమలతో అల్లాడి పోతున్నామని వాపోతున్నారు. ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు ఆగిపోతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో తల్లడిల్లుతున్నమన్నారు. కరెంటు లేక ఫ్యాన్లు పనిచేయక పెద్దలు, పిల్లలు అల్లాడిపోతున్నారు. ఎడాపెడా విద్యుత్ కోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నామన్నారు. రాత్రి వేళల్లో వంటలు వండుకోలేక, అత్యవసర మీటింగ్లు పెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమల దాడితో రోగాలు ప్రభలుతాయని ఆందోళన చెందుతున్నారు. ఉదయం పనికి వెళ్లి సాయంత్రం వచ్చేసరికి కరెంటు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. కరెంట్ ఎప్పుడు పోతుందో.. ఎప్పుడు వస్తుందో తెలియక పడిగాపులు కాస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంటు కోతలు ఉదయం పూట పెట్టుకోవాలని కోరుతున్నారు.

## ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

-- సిపిఎం డిమాండ్



ఆదోని రూరల్ పల్లె వెలుగు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, ఆదోని ఉమ్మడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ ఈరోజు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ ఇంత తీవ్రమైన కరువు ఏర్పడినప్పటికీ కూటమి నాయకులకు ప్రభుత్వానికి కళ్ళకు కనిపించడం లేదా అని అన్నారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వెంటనే ప్రభుత్వం తక్షణమే ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువులు,విత్తనాలు ధరలు పెంచి రైతులపై భారం వేసిందని వారన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి పెరిగిపోయిందని, తక్షణమే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తక్షణమే కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యల్లో భాగంగా రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో పంట రుణాలను మాఫీ చేయాలని,ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని,700 వేతనం ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, పశువులకు పశుగ్రాసం ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే రామాంజనేయులు, ఊచ్చి రప్ప, మండల నాయకులు అయ్యప్ప, మునిస్వామి, పాండురంగ, హనుమంత్ రెడ్డి, పట్టణ నాయకులు గోపాల్, తిప్పన్న, శాఖ కార్యదర్శిలు అనీఫ్ భాష,
తయన్న, వివిధ గ్రామాల పార్టీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయంలో

## రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

**ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక.. అర్జీల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు హాజరు.**





ఆదోని (పల్లె వెలుగు): మంత్రాలయం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సెప్టెంబర్ 11న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి అరుణ దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ఒక నియోజకవర్గం-- నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సెప్టెంబర్ 11, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మంత్రాలయంలోని హెచ్ఆర్‌బీ కళ్యాణ మండపం, మాధవరం రోడ్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరై మంత్రాలయం నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించి పరిష్కారం కోసం వినతులు చేసుకోవచ్చని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో అరుణ దేవి సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించాలని కోరారు.

## చెన్నమ్మ సర్కిల్‌లో ట్రాఫిక్ నరకం: తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు, విద్యార్థులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు మండల పరిధిలోని చెన్నమ్మ సర్కిల్ వద్ద




ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. సాయంత్రం వేళల్లో ప్రధాన మార్గాలన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

కొత్త బస్టాండ్ వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, చౌరస్తా నుంచి వచ్చే ఆటోలు, ముజఫర్ నగర్ మార్గంలో రాకపోకలు సాగించే సర్వీస్ ఆటోలతో పాటు భారీ వాహనాలు ఒకేసారి సర్కిల్‌కు చేరుకోవడంతో ఈ రద్దీ ఏర్పడుతోంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలు--కళాశాలల నుంచి వచ్చే విద్యార్థులు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలు సైతం ముందుకు కదలలేని దుస్థితి నెలకొంది.

ట్రాఫిక్ నియంత్రణకు తగిన సిబ్బంది లేకపోవడం, ఇరుకైన అండర్‌పాస్ వద్ద వాహనాలు క్రమశిక్షణ లేకుండా ముందుకు దూసుకురావడం వల్లే సమస్య మరింత జటిలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్, ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పందించి, సాయంత్రం వేళల్లో ఇక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రుద్రవరం కేజీబీవీలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం

రుద్రవరం.పల్లె వెలుగు: రుద్రవరం లోని కేజీబీవీ పాఠశాలలో గురువారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కౌన్సిలర్ ఆర్. హనీఫా మరియు సిబ్బంది ఆధ్వర్యంలో "చర్య ద్వారా ఆశను కల్పిద్దాం" అనే ఇతివృత్తంతో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని, ఆశావాదాన్ని పెంపొందించేలా 'హోప్ ట్రీ', చర్చలు మరియు చిన్న నాటికల ద్వారా ఒత్తిడి నిర్వహణ, తోటివారికి అండగా నిలవడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమస్యలు వచ్చినప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సిలర్ సహాయం తీసుకోవాలని వివరిస్తూ, "సహాయం కోరడం బలహీనత కాదు, అది ధైర్యానికి గుర్తు" అని కౌన్సిలర్ విద్యార్థులకు సూచించారు. చివరగా విద్యార్థులతో ఆశ, దయలపై ప్రతిజ్ఞ చేయించగా, పాఠశాలలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.




# ఉప్పెనలా ఎగిసిపడ్డ అఖిలపక్ష పోస్టుకార్డుల విప్లవం.

**ఆర్ ఏ ఆర్ ఎస్ పరిరక్షణే ధ్యేయం.. వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి కలెక్టరేట్‌ను తక్షణమే ఖాళీ చేయాలి.**

**రైతుల కడుపు కొట్టి పార్టీ ఆఫీసా? నూనెపల్లె మార్కెట్ యార్డు భూకేటాయింపును వెంటనే రద్దు చేయాలి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పవిత్రమైన వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని (ఆర్ ఏ ఆర్ ఎస్) తాత్కాలిక కలెక్టరేట్ పేరిట నిర్వీర్యం చేయడాన్ని, అటు రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులో రెండు ఎకరాల స్థలాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కట్టబెట్టడాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తోంది. ఈ అక్రమ కేటాయింపులు, అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జననీరాజనం లభించింది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై అవగాహన పొందిన ప్రజానీకం, స్వచ్ఛందంగా కదలివచ్చి ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై తమ నిరసన స్వరాల్ని పోస్టుకార్డుల రూపంలో సంతకాలు చేసి పంపారు.

**ఎన్జీవోస్ కాలనీలో హోరెత్తిన చైతన్య పోరు.**

గురువారం పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ వేదికగా సాగిన అవగాహన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 125 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆర్ ఏ ఆర్ ఎస్ ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి వెన్నుముక. విత్తన పరిశోధనలు, నూతన సాంకేతికతలు, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఇటువంటి చారిత్రక పరిశోధనా సంస్థ ప్రాంగణంలో కలెక్టరేట్ నడపడం అక్షరాలా పరిశోధనా రంగాన్ని పాతరేయడమే! రైతులకు దక్కాల్సిన ఫలితాలను అడ్డుకోవడమే! వెంటనే ఆర్ ఏ ఆర్ ఎస్ నుండి కలెక్టరేట్‌ను తరలించాలి అని హెచ్చరించారు.

**రైతుల హక్కులపై బరితెగింపు సహించేది లేదు!**

అలాగే, రైతుల సంక్షేమానికై ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని ఒక రాజకీయ పార్టీ కార్యాలయానికి ధారాదత్తం చేయడం సహేతుకం కాదని అని నాయకులు ధ్వజమెత్తారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి చేసిన ఈ అక్రమ కేటాయింపును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**రైతు నష్టపోతే సమాజమే కూలిపోతుంది!**

రైతు దెబ్బతింటే అది ఒక్క రైతు సమస్య మాత్రమే కాదు; దేశ ఆహార భద్రతకే ప్రమాదం! వ్యవసాయ పరిశోధనా సంస్థలను కాపాడుకోవడం, మార్కెట్ యార్డుల భూములను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని నాయకులు పిలుపునిచ్చారు.

**ప్రజాబలం తోనే నిరంకుశత్వానికి చెక్!**

ప్రభుత్వం తీరు మారే వరకు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలు వెనక్కి తీసుకునే వరకు ప్రజా ఒత్తిడిని తీవ్రతరం చేయడమే ఈ పోస్టుకార్డు ఉద్యమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్న ప్రజల భాగస్వామ్యం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని ఐక్యవేదిక కొనియాడింది.



ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ప్రముఖ న్యాయవాది శంకరయ్య, రైతు కూలీ సంఘం నాయకులు రాజశేఖర్, సిపిఐ సోమన్న, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు పులి కొండన్న, యర్రం శంకర్ రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షణ్ముఖరావు, క్రిష్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, రైతు నాయకులు శివకుమార్ రెడ్డి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, నిట్టూరు సుధాకర్ రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పారిశ్రామిక రంగంపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండల మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థి విద్యార్థులను పారిశ్రామిక సందర్శన నంద్యాలలో ఉన్న పారిశ్రామిక కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు నంద్యాలలోని మహీంద్రా, మారుతి సుజుకి సర్వీస్ సెంటర్లను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆటోమోటివ్ ట్రేడ్ విద్యార్థులు వాహనాల సర్వీసింగ్, మెయింటెనెన్స్, రిపేర్ విధానాలు, ఆధునిక పరికరాల తో పాటు అవగాహన కల్పిస్తూ, గతంలో ఉన్న మోటారు వెహికల్ పై ప్రస్తుతము ఎలక్ట్రానిక్ బేసిక్స్ సెన్సార్ వాహనాలగురించి ఆటోమొబైల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, తమ పాఠ్యాంశాలకు అనుగుణంగా ప్రాక్టికల్ అవగాహన పొందారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి శైలజ మాట్లాడుతూ ప్రస్తుత పరిశ్రమకు రంగంలో ఆటోమేటివ్ ట్రేడ్ విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునే అంశాలతో పాటు పరిశ్రమల్లో వాస్తవంగా అమలవుతున్న పని విధానాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తాయి" అని తెలిపారు.







జి సి. డి.ఓ జ్యోతి మాట్లాడుతూ, వాహనాల పరిశ్రమకు రంగంలో ఆటోమేటిక్ ట్రేడ్ విద్యార్థులు పరిశ్రమలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా తాము తరగతుల్లో నేర్చుకున్న సాంకేతిక అంశాలను ఆచరణలో ఎలా ఉపయోగిస్తున్నారో తెలుసుకునే అవకాశం లభిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. అదేవిధంగా వెహికల్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమల పని విధానం, ఆధునిక ఆటోమొబైల్ సాంకేతికత మరియు ఉపాధి అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఈ పారిశ్రామిక సందర్శన ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు పరిశ్రమల అవసరాలను అర్థం చేసుకుని, భవిష్యత్తులో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ శిక్షణ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్ల కిందే చదువులా?

- **ఆర్.జీ. నగర్ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలి**
- **ఐదు వందల మంది విద్యార్థులకు ఆరు గదులేనా? --- ఎస్ఎఫ్ఐ**
- **కాంపౌండ్ వాల్, పైకప్పు మరమ్మతులు చేపట్టాలి మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలి.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలోని ఆర్.జీ. నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదులు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు పైకప్పు మరమ్మతులు చేపట్టాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సంజయ్, శశిధర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో దాదాపు ఐదు వందల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ కేవలం ఆరు తరగతి గదులు మాత్రమే ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.





తరగతి గదులు సరిపోక కొంతమంది విద్యార్థులు చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల వారి విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వెంటనే అదనపు తరగతి గదులు నిర్మించాలని, పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల పైకప్పు మరమ్మతులు చేపట్టి, మరుగుదొడ్లను ప్రతిరోజూ పరిశుభ్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# ఆదోనిలో ఆక్రమణలపై కొరడా!

**● రోడ్ల విస్తరణకు అధికారుల కసరత్తు. ● ప్రభుత్వ భూములు, రోడ్ల ఆక్రమణల గుర్తింపునకు చర్యలు. ● రోడ్డు మార్జిన్ల సర్వే నిబంధనల మేరకు ఆక్రమణల తొలగింపు. ● అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పార్థసారథి.**

ఆదోని (పల్లె వెలుగు): పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ రోడ్లు, ప్రభుత్వ భూములపై ఉన్న ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు.
ఈ మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీ ఉదయం 11 గంటలకు ఆదోని మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు.
సమావేశంలో రోడ్ల విస్తరణకు అవసరమైన ప్రాంతాలను గుర్తించడం, రోడ్డు మార్జిన్లు, ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులను నిర్ధారించడం, ప్రభుత్వ రోడ్లు, భూములపై ఉన్న ఆక్రమణలను గుర్తించి నిబంధనల మేరకు తొలగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నారు.





పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ రహదారులను అభివృద్ధి



చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ సమన్వయ సమావేశానికి రెవెన్యూ, మున్సిపల్, రోడ్లు--భవనాలు, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, పోలీస్, సర్వే, పట్టణ ప్రణాళిక తదితర శాఖల అధికారులు హాజరుకానున్నారు.

# వైసీపీ నాయకుడు పెనుగొండ సుంకన్నను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



పట్టణంలోని 20వ వార్డు నివర్తి నగర్‌కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెనుగొండ సుంకన్న ఇటీవలే కాలికి గాయమై అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు.
ఈ సందర్భంగా సుంకన్న ఆరోగ్య పరిస్థితిని, గాయం తీవ్రతను అడిగి తెలుసుకున్న శిల్పా రవి రెడ్డి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
అనంతరం తనవంతు బాధ్యతగా నైతిక స్థైర్యాన్ని నింపుతూ 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టసమయంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ సభ్యులు దేశం సుధాకర్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ మానిపాటి ఆంజనేయులు, సత్తి గోవిందరెడ్డి, ఎం. సుబ్బరాయుడు, రామచంద్రుడు తదితర ముఖ్య నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోని పరిసరాల్లో స్వల్ప భూకంపం

**3.6 తీవ్రతతో ప్రకంపనలు.. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ప్రజలు**

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని పట్టణం, పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి స్వల్ప భూకంప ప్రకంపనలు ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేశాయి. రాత్రి 7.45 గంటల సమయంలో భూమి స్వల్పంగా కంపించడంతో పలువురు ఇళ్ల నుంచి బయటకు వచ్చి పరిస్థితిని గమనించారు.
నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్సీఎస్) వివరాల ప్రకారం ఈ ప్రకంపనలు రిక్టర్ స్కేలుపై 3.6 తీవ్రతతో నమోదైనట్లు సమాచారం. భూకంప కేంద్రం తక్కువ లోతులో ఉండటంతో ఆదోని




పట్టణంతో పాటు సమీప గ్రామాల్లోనూ ప్రకంపనల ప్రభావం స్వల్పంగా కనిపించినట్లు స్థానికులు తెలిపారు.
కొన్ని ఇళ్లలో కిటికీలు, వస్తువులు స్వల్పంగా కదలడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.
భూకంప తీవ్రత తక్కువ స్థాయిలో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించినట్లు సమాచారం. ఏవైనా ప్రకంపనలు మళ్లీ అనిపిస్తే ప్రజలు ప్రశాంతంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

# విమానాశ్రయం ప్రైవేటీకరణ ప్రయత్నం ఆపివేయాలి

(రేణిగుంట, సెప్టెంబర్ 10, గురువారం) : ఒణిగుంట విమానాశ్రయం ప్రైవేటీకరణ ప్రయత్నాలు వెంటనే ఆపివేయాలని మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేణిగుంట పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రేణిగుంటకి రావడానికి ముఖ్యంగా మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు. మొదటిది అవినీతి అని, రెండవది అభివృద్ధి అని, మూడవది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అని తెలిపారు. రేణిగుంట మండలంలో జగన్ పార్టీ వాళ్లు, చంద్రబాబు పార్టీ వాళ్లు దాదాపు 300 ఎకరాల పేదల భూములను ఆక్రమించుకొని లేఅవుట్లు వేసుకొని అమ్ముకుంటున్నారని కంఠొపాటంగా చెప్పారు. రేణిగుంట పరిసర ప్రాంతాలలోని అన్నా



స్వామి పల్లి,అల్లిమిట్ట, యల్లమండ్యం, వేణుగోపాలపురం, తూకివాకం, వెంకటాపురం, చెంగారెడ్డి పల్లి, జగన్ పేపర్ ఎదురుగా దాదాపు 1,000 కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న అసలు పోలీసు వ్యవస్థ ఉందా అని ఉంటే ఏం చేస్తున్నారని ముక్కు సూటిగా ప్రశ్నించారు. ఈ భూ కబ్జాలను వెంటనే ఆపాలని చంద్రబాబును వినయంగా డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. విమానాశ్రయం ప్రైవేటీకరణ జరిగితే నష్టపోయేది చంద్రబాబు నాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా విమానాశ్రయాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.రావణన్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పి మాంసం విక్రయం పై విచారణ

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బుక్కాపురం-అల్లినగరం గ్రామాల మధ్యనున్న పొలాల్లో దుప్పి మాంసాన్ని విక్రయించారన్న సమాచారంపై అటవీశాఖ అధికారులు గురువారం ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. దుప్పిని చంపిన తర్వాత ఆ మాంసాన్ని కేజీల ప్రకారం ప్యాకెట్లుగా తయారుచేసి విక్రయించారన్నది ఆరోపణలు వినిపిస్తున్నాయి. వన్యప్రాణుల వేట కొనసాగుతుందోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై మహానంది డిఆర్ఓ హైమావతిని వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచరణ చేపడుతున్నామన్నారు. కానీ ఇవన్నీ ఊహగానాలని ఆమె తెలిపారు.

# జిల్లా స్థాయి సీనియర్ బేస్‌బాల్ సెలక్షన్‌లో రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

రుద్రవరం.పల్లె వెలుగు: జిల్లా కేంద్రమైన నంద్యాలలోని ఎస్.పి.జి. గ్రౌండ్‌లో ఆగస్టు 30వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ బేస్‌బాల్ సెలక్షన్‌లో ఆదర్శ పాఠశాల మరియు



కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.
ఈ సెలక్షన్‌లో వెంకటకల్పన, సుప్రజ, పవిత్ర, ఉదయభాను, వెంకటలక్ష్మి, లక్ష్మీకళ్యాణి, పద్మజ, రాధిక, గంగోత్రి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థినులు ఈ నెల 12, 13, 14 తేదీలలో పుట్టపర్తిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు అని అన్నారు.
పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.డి. శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థినులు నిరంతర సాధన, క్రమశిక్షణతో శిక్షణ పొందడం వల్లే జిల్లా స్థాయి సెలక్షన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా సమష్టి కృషితో ఆడి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు.
విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.
రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థినులు మరింత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించి రుద్రవరం మోడల్ స్కూల్‌కు మరియు నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల కుటుంబం ఆకాంక్షించింది.

# కొలిమిగుండ్లలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలు

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- కొలిమిగుండ్ల గ్రామంలో శ్రీకృష్ణ



జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొలిమిగుండ్ల మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో భక్తుల సమక్షంలో ఊరేగింపు నిర్వహించారు. పాటలు, కోలాటాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తి గీతాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని భక్తి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, భగవద్గీత బోధనలు మరియు ఆధ్యాత్మిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని,నిర్వాహకులు సూచించారు. భక్తుల కోలాటాలు, సన్నాయి వాయిద్యాలు, కృష్ణ నామస్మరణలతో కొలిమిగుండ్ల గ్రామం మొత్తం భక్తిమయంగా మారింది. జన్మాష్టమి వేడుకలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించేలా నిర్వహించినందుకు స్థానికులు నిర్వాహకులను అభినందించారు.

# పెంకు పురుగుల బెడద ! ఇళ్ల పరిశీలన చేసిన ఎంపీడీవో

కాత్రేనికోన,సెప్టెంబర్10 గ్రామంలో గత కొన్ని రోజులుగా పెంకు పురుగుల (బీటిల్స్) బెడద తీవ్రరూపం దాల్చడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల గోడలు, పైకప్పులు, నిత్యావసర సరుకులపై ఈ పురుగులు విపరీతంగా వ్యాపిస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతూ సమస్యను ఎంపీడీవో బి. రాజేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల వినతి మేరకు స్పందించిన ఎంపీడీవో గ్రామంలోని ప్రభావిత ఇళ్లను క్షేత్రస్థాయిలో సూక్ష్మంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి పురుగుల తీవ్రతను స్వయంగా పరిశీలించి, గ్రామస్తులతో మాట్లాడి సమస్య వివరాలను తెలుసు కున్నారు. సమీపంలో ఉన్న భారత ఆహార సంస్థ (ఎఫ్సీఐ) గోడౌన్ నుంచే ఈ పెంకు పురుగులు నివాస ప్రాంతాల్లోకి భారీగా వ్యాపిస్తున్నా యని స్థానికులు ఆయనకు వివరించారు. గోడౌన్లలో నిల్వ ఉంచిన ధాన్యం నిల్వల నుంచే ఇవి ఇళ్లపైకి దండెత్తుతున్నాయని బాధితులు వాపోయారు. దీనిపై ఎంపీడీవో రాజేశ్వర్ రావు స్పందిస్తూ, ఎఫ్సీఐ ఉన్నతాధికారు లతో తక్షణమే మాట్లాడి సమస్య తీవ్రతను వివరిస్తామని తెలిపారు. గోడౌన్లతో పాటు గ్రామ పరిసరాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీ తదితర శాశ్వత నివారణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పురుగుల బెడద నుంచి ప్రజలకు త్వరలోనే ఉపశమనం కల్పిస్తామని స్పష్టం చేశారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com